


ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన 'అభయ ఫౌండేషన్' 19వ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. గత 19 ఏళ్లుగా 20 లక్షల మందికి పైగా నిరుపేదలకు అండగా నిలుస్తున్న అభయ బృందానికి నా అభినందనలు.

సంస్థ వ్యవస్థాపకులు శ్రీ బాలచంద్ర గారు, సీఈఓ శ్రీ వెంకట్ చంగవల్లి గారు, బృంద సభ్యులు దేవకి వాసుదేవరావు గారు చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం. స్వచ్ఛంద సంస్థలు కేవలం సేవా కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఉత్తమ 'పౌర నిర్మాణ కేంద్రాలు'గా మారాలి.

ప్రతి పది మంది పిల్లలకు ఒక 'మార్గదర్శి'ని ఏర్పాటు చేసి, వారికి చదువుతో పాటు భారతీయ విలువలని బోధించాలి. విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలలో తల్లిదండ్రులు, గురువులతో సమానంగా ఈ మార్గదర్శకులు కీలక పాత్ర పోషించినప్పుడే సేవ పరిపూర్ణమవుతుంది.

https://www.facebook.com/share/p/1EkEU6C8nJ/